క్లుప్తంగా

నృసింహుడిని దర్శించుకున్న హాస్యనటుడు రమేశ్



రమేశ్‌ను సన్మానిస్తున్న అర్చకులు

ధర్మపురి: శ్రీలక్ష్మీనృసింహస్వామిని సినీ హాస్య నటుడు (తాగుబోతు) రమేశ్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ పక్షాన వేద పండితులు ఆశీర్వచనం అందించారు. సీనియర్ అసిస్టెంట్ అలువాలు శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం కప్పి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వేదపండితులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

మేడిపల్లి: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కొత్తపెల్లి భాస్కర్‌కు రూ.25 వేలు, పిడుగు రాజిరెడ్డికి రూ.60 వేల విలువగల సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం వారికి అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి అజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఎండీ మగ్బుల్, గడ్డం జీవన్, ఎండీ చాంద్ పాషా, కటిపెల్లి శేఖర్ రెడ్డి, వరుణ్, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన టీచర్లకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

కథలాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోపనిచేసి బదిలీపై వెళ్లిన 16 మంది టీచర్లను సోమవారం విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మోడల్ స్కూల్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు 11 ఏళ్లుగా విద్యార్థులకు పాఠాలు చెప్పిన టీచర్ల సేవలు మరవలేనివని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అనిత, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను విస్మరించొద్దు



విచారిస్తున్న ఆర్డీవో మధుసూధన్

జగిత్యాల: వయోవృద్ధులను విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆర్డీవో మధుసూధన్ అన్నారు.ఈ మేరకు వృద్ధుల సంరక్షణపై వచ్చిన పలు ఫిర్యాదులపై ఆయన సోమవారం పలు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. వృద్ధుల సంరక్షణ బాధ్యత కుమారులదేనని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో హుస్సేన్, సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థులకు బంగారు పతకాలు



పతకాలు అందుకుంటున్న విద్యార్థులు

కోరుట్ల: ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ –2024 పోటీల్లో కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఛాంపియన్స్ కరాటే డో అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీలు ఆదివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు దీక్షిత్, శంకర్ కటా, కుమ్మితే విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు. పోటీల్లో సత్తాచాటి పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్ రమేశ్, తదితరులు అభినందించారు.



నిమజ్జనానికి తరలుతున్న దుబ్బరాజన్న ఆలయ వినాయకుడు



పెగడపల్లి: నిమజ్జనంలో మహిళల కోలాటం



మేడిపల్లి: నిమజ్జనోత్సవంలో ఒగ్గు కళాకారులు, యువకులు



జగిత్యాలరూరల్: మోరపల్లిలో వినాయక నిమజ్జనం

గంగమ్మ ఒడికి గణేశుడు..

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్/ఇబ్రహీంపట్నం/మల్యాల/సారంగాపూర్/మేడిపల్లి/మల్లాపూర్/కథలాపూర్/పెగడపల్లి: జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనం సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథులను భక్తులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. విద్యార్థులు, చిన్నారులు, యువకులు, గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మేళతాళాలు, డప్పుచప్పుళ్లు, భాజా బజంత్రీల మధ్య జై భోలో గణేశ్ మారాజ్‌కీ జైజై అంటూ కేరింతలు దుతూ ఆనందోత్సాహాలతో యువకులు, యువతులు, మహిళలు కోలాటాలు ఆడుతూ, చిన్నారులు నృత్యాలు ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఊరేగింపులో పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో ఆదర్శయూత్ వినాయక నిమజ్జన శోభాయాత్ర



ఇబ్రహీంపట్నం కేజీబీవీలో విద్యార్థినుల నృత్యాలు



సారంగాపూర్: రేచపల్లి మంటపంలో యువకుల సందడి



కరీంనగర్: కొండగట్టులో వినాయక నిమజ్జనం



మెట్‌పల్లి: వట్టివాగు వద్ద భారీ విగ్రహంతో భక్తులు



కథలాపూర్: బొమ్మెనలో మహిళల కోలాటం



మెట్‌పల్లిరూరల్: ఆదర్శయూత్ ఆధ్వర్యంలో..



ధర్మపురిలో వినాయక నిమజ్జనం



జగిత్యాలలో వినాయక నిమజ్జనోత్సవంలో న్యాయవాదులు



జగిత్యాల అగ్రికల్చర్ వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న రెడ్డి సంఘం సభ్యులు



రాయికల్ నిమజ్జనోత్సవంలో మహిళల సందడి

గణనాథుని మంటపాల్లో ప్రత్యేక పూజలు



రంగపేటలో అన్నదానం చేస్తున్న జీవన్‌రెడ్డి



కోరుట్ల: పూజలు చేస్తున్న మహిళలు



ధర్మపురిలో మహిళల కుంకుమపూజ

రాయికల్: పట్టణంలోని వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద సోమవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వందేమాతరం సభ్యులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని రంగపేటలో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వివిధ వినాయక మండపాల్లో పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ధర్మపురి మార్కెట్ కమిటీ మెంబర్ రామడుగు రవి, నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి : గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా ధర్మపురి కాశెట్టివాడలో మహా గణపతి వద్ద సోమవారం మహిళలు కుంకుమార్చనలు చేశారు.

కోరుట్ల: పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని మాతృభూమి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గణనాథుని వద్ద కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు సాగునీరందించే డీ–53 ప్రధాన కాలువ వంతెనలకు ఇరువైపులా నిర్మించిన సెఫ్టీవాల్స్ శిథిలమయ్యాయి. సారంగాపూర్ మండలం రంగపేట గ్రామ శివారుల్లోని డీ–53 ప్రధాన కాలువపై సారంగాపూర్ మండలం నుంచి రాయికల్ మండలం వైపు వెళ్లే రహదారిపై ఏర్పాటు చేసిన వంతెనకు ఇరువైపులా సెఫ్టీవాల్స్ పూర్తిగా శిథిలమయ్యాయి. వాహనదారులు వంతెన దాటే సమయంలో భయాందోళనకు గురవుతున్నారు. వంతెనకు ఇరువైపుల సేఫ్టీవాల్స్ నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
చక్రునాయక్, డీఈ, ఎస్సారెస్పీ, సెల్ నం: 9652638815

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

అసంపూర్తి వంతెనతో అవస్థలు



వంతెన వద్ద మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వెల్గటూర్ : అసంపూర్తి వంతెనతో ప్రజలు అవస్థలు పడుతున్నారని ధర్మపురి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాంబాబు ఆరోపించారు. సోమవారం ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో అసంపూర్తిగా ఉన్న పాతగూడూర్–రాజారాంపల్లి హైలెవల్ వంతెనపై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం ప్రారంభించిన వంతెన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచినా ముందుకు సాగలేదని అన్నారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఇటీవల ఈ వంతెన నిర్మాణ పనులు పరిశీలించి త్వరగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వంతెన నిర్మాణం పూర్తికాకపోవడంతో వర్షాకాలం రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వెంటనే వంతెన నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేని పక్షంలో వంతెన సమస్య పరిష్కారమయ్యే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, ఉపాధ్యక్షుడు గంగాచలం, పున్నంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాగర్, రామాంజనేయులు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పెగడపల్లి:మండలంలోని ల్యాగలమర్రి గ్రామానికి చెందిన ఉప్పులేటి గంగమ్మ (47) చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై రవికిరణ్ కథనం ప్రకారం.. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న గంగవ్వ జీవితంపై విరక్తి చెందిన ఈ నెల 10న రాత్రి ఇంట్లో క్రిమిసంహారక మందు తాగింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలి భర్త ఉప్పులేటి దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

భక్తులకు తాగునీరు పంపిణీ చేసిన ముస్లింలు



మెట్‌పల్లి: పట్టణానికి చెందిన ముస్లింపురా యంగ్ యూత్ సభ్యులు మత సామరస్యాన్ని చాటారు. సోమవారం జరిగిన నిమజ్జనం సందర్భంగా స్థానిక మార్కెట్‌లో రోడ్‌లో హిందూ భక్తులకు మంచినీటిని పంపిణీ చేశారు. వీరిని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కమిషనర్ మోహన్ అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందిస్తున్న లక్ష్మీ తండావాసులు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి లక్ష్మీతండాకి చెందిన గుగ్లావత్ పాండు విద్యుత్ షాక్‌కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, ఆ తండావాసులు సోమవారం రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. పాండు ఈ నెల 14 న మంచినీళ్ల బావి వద్ద మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్‌ఘాతానికి గురై తీవ్రంగా గాయపడడంతో కుటుంబసభ్యులు జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పాండుది నిరుపేద కుటుంబకావడంతో తండావాసులందరూ కలిసి రూ.20 వేల నగదును సేకరించి ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబానికి అందజేశామన్నారు. కార్యక్రమంలో తండావాసులు భూమ్‌లాల్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా గల్ఫ్ కార్మికులు

సారంగాపూర్: తల్లిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు గల్ఫ్ కార్మికులు అండగా నిలిచారు. అర్పపల్లి గ్రామానికి చెందిన బోండ్ల బాపు కుమార్తె జలను కొడిమ్యాల మండలం గౌరాపూర్ గ్రామానికి చెందిన జిట్టవేని మహేశ్‌తో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు. జల బ్రెయిన్ క్యాన్సర్‌తో మృతిచెందింది. ఆమె పిల్లలు చిన్నవారు కావడంతో అర్పపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాము, బదినపల్లి(బంగ్లా) శంకర్, గుండారపు రాజేశం, కొండ సాగర్, అంగపల్లి చంద్రశేఖర్, జుంజూరు సురేశ్, ఎండబెట్ల కిరణ్ , కాశవేణి మహేశ్ తదితరులు నేను సైతం అంటూ ఓ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. వీరితో పాటు మరికొంత మందితో కలిసి రూ. 1,37,500 జమ చేశారు. వీటిలో నుంచి పిల్లల పేరున రూ.1,02,500 ఎల్ఐసీలో పాలసీలు చేయించి, మిగిలిన రూ. 35 వేలు పిల్లలకు ఖర్చుల కోసం అందజేశారు. వీరికి జల తండ్రి బాపు, భర్త మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారులకు సాయం పత్రాలు అందించిన దాతలు

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న విశ్వకర్మ నాయకులు

మల్లాపూర్: మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో సోమవారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులందరు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు ఇల్లెందుల వేణుగోపాల్‌చారి,నాయకులు బద్దం కమలాకర్ రెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు ఇల్లెందుల శంకర్, గణేష్, కాంతయ్యాచారి, నరేష్, నాయకులు గడ్డం నవీన్‌రెడ్డి, పులి సాయిలు తదితరులు పాల్గొన్నారు.